ఆయుష్ ఓపీ వైద్య సేవలు ప్రారంభించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

మాట్లాడుతున్న కలెక్టర్

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6 : ఆయుష్ ఓపీ వైద్య సేవలు ప్రారంభించాలని కలెక్టర్ రాహుల్శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్ కళాశాలల ప్రిన్సిపాల్, సిబ్బందితో వసతి సౌకర్యం, సిబ్బంది సర్దుబాటు తదితర అంశాలపై ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయుష్ సేవలు ప్రారంభించాలని, నర్సింగ్ కళాశాలకు సిబ్బంది సర్దుబాటు, ఫర్నిచర్, పరికరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నర్సింగ్ కళాశాలలో సీసీ కెమెరాలు, మంచినీటి సరఫరాకు ఆర్‌వో ప్లాంట్, తదితర సౌకర్యాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ, ఆయుష్ అధికారి తనూజా రాణి, టీజీఎంఎస్ఐడీసీ ఏఈ రవికిరణ్‌రావు, డీఈఈ రాందేవ్ అగర్వాల్, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ హెబ్సీబా, ఆయుష్ జిల్లా ప్రోగ్రాం అధికారి లియో చంద్ర పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

జూకల్‌లో చేతిపంపును పరిశీలిస్తున్న డీఈఈ శ్వేత

టేకుమట్ల/ చిట్యాల/ కాటారం/ భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6 : వేసవి కాలం సమీపిస్తుండడంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు గురువారం గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బల్క్ సప్లై వివరాలు తెలుసుకుని, వేసవిలో నీటి ఎద్దటిని ఎదుర్కొనేందుకు అదనపు తాగు నీటి వనరులను గుర్తించారు. టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి, పంగిడిపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎంపీవో సురేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీశ్ వాటర్ ట్యాంక్‌ల పరిసరాలను పరిశీలించారు. గ్రామాల్లో ఆపరేటర్ల ద్వారా జరిగే క్లోరినేషన్ తనిఖీ చేశారు. వారివెంట కార్యదర్శులు సురేశ్, ప్రవీణ్, శారద ఉన్నారు. చిట్యాల మండలం జూకల్ గ్రామంలో చేతిపంపులు, మిషన్ భగీరథ నల్లాలు, నీటి సరఫరా పైప్ లైన్లను ఎంపీడీవో జయశ్రీ తో కలిసి డీఈఈ శ్వేత పర్యవేక్షించారు. ఏవైనా లోటు పాట్లు ఉంటే కార్యదర్శులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వారివెంట మిషన్ భగీరథ ఏఈఈ గీత, పంచాయతీ కార్యదర్శి మహేశ్ ఉన్నారు. కాటారం మండలం నస్తూర్‌పల్లి, తదితర గ్రామాల్లోని నీటి ట్యాంకులు, చేతిపంపులు, నీటి సరఫరా చేసే మోటార్లను ఎంపీవో వీరస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్ పరిశీలించారు. భూపాలపల్లి మండలం చికెన్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లో ఎంపీవో నాగరాజు ఆధ్వర్యంలో అధికారులు పాడైన చేతి పంపులు, పగిలిన నీటి పైపులను రిపేరు చేయించారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారంలో పరామర్శిస్తున్న పుట్ట మధు

కాటారం(మల్హార్), ఫిబ్రవరి 6 : కాటారం మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నేత కొండపర్తి రమేశ్ తండ్రి కొండపర్తి సమ్మయ్య ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం మల్హార్ మండలం రుద్రారం గ్రామంలో కార్నె రాజమణి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మధు పరమార్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, ఉపాధ్యక్షులు ఊర వెంకటేశ్వర్‌రావు, మండల లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు, యూత్ మండలాధ్యక్షుడు జాగిరి హరీశ్, మాజీ ఎంపీటీసీలు బాసాని రవి, పొట్ల ఎల్లయ్య, నాయకులు జక్కు శ్రావన్, వంగల రాజేంద్రాచారి, తైనేని సతీశ్, చీమల వంశీ, రాజమౌళి, మేడిగడ్డ దుర్గారావు, చాకినాల ప్రశాంత్, అట్టెం పోచయ్య, ఎండీ షిరాజ్, ఎండీ మున్నా, గంట సమ్మయ్య, పోడేటి లింగయ్య, రాజు పటేల్, బొడ్డు సుధాకర్, రామిల్ల రాజు, రాజ్‌కుమార్, నారాయణ, అనుమల రమేశ్, బోడ తిరుపతి, చందా శ్రీనివాస్, ఓలపు శ్రీనివాస్, బొడ్డు మధుకర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

కాటారం(మల్హార్), ఫిబ్రవరి 6 : తాడిచెర్లకు చెందిన రహమాన్ గురువారం అనారోగ్యంతో మృతి చెందగా మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరమార్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు తాజోద్దీన్, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీశ్, గ్రామ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్‌రావు, నాయకులు మల్క రాజేశ్వర్‌రావు, తిక్క వినయ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462
WANTED
jobs Apply Now!
★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహా కుంభాభిషేకానికి వేళాయే..

- కాళేశ్వరాలయంలో నేడు ప్రారంభం
- 1982 జీర్ణోద్ధరణ తర్వాత మళ్లీ ఇప్పుడే..
- భారీగా తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన దేవాదాయశాఖ అధికారులు

కాళేశ్వరం గర్భగుడిలో స్వామి వార్ల ద్విలింగాలు

మహదేవపూర్ (కాళేశ్వరం), ఫిబ్రవరి 6 : మహదేవపూర్ మండలం కాళేశ్వరముక్తీశ్వర క్షేత్రంలో నేటి (శుక్రవారం) నుండే మహా కుంభాభిషేక ఘట్టం ప్రారంభం కానుంది. 7 నుంచి 9వ తేదీ వరకు మహాత్తర ఘట్టం జరగనుంది. 1982లో జీర్ణోద్దారణ సమయంలో ఆలయంలో చేసిన మహాకుంభాభిషేక మహోత్సవం 43 ఏండ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు చేపడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా శృంగేరి పీఠాధిపతి భారతితీర్థ స్వామి ఆశీస్సులతో ముహర్తం ఖరారు చేయగా ఈ ఘట్టం వారి అనుబంధ పీఠం ఆంధ్రప్రదేశ్‌లోని తుని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి చేతుల మీదుగా నిర్వహించేందుకు దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడురోజుల పాటు ప్రతి రోజూ ఉదయం 7:30 గంటల నుంచి వివిధ పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఆదివారం10:42 గంటలకు మహా కుంభాభిషేక మహాత్తర ఘట్టం నిర్వహించునున్నారు.

మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

భూపాలపల్లి రూరల్ : మహా కుంభాభిషేకం మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. గురువారం ఆయన మహోత్సవాల షెడ్యూల్‌ను ప్రకటించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. స్వామి వారి తీర్థ ప్రసాదాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్య ఏర్పాట్లకు అధికారులు విధులు కేటాయించామన్నారు.అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఆలయంలో ఇది రెండో సారి..

1982లో ఆలయంలో జీర్ణోద్ధరణ తర్వాత మహాకుంభాభిషేక ఘట్టం చేశారు. మళ్లీ ఇప్పు డు ఆలయంలో మహా కుంభాభిషేక మ హాత్తర ఘట్టం నిర్వహించడం ఇది రెండో సారి. 43 ఏండ్ల తర్వాత మహా కుంభాభిషేకం మహోత్సవం నా ద్వారా నిర్వహించే అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉంది.

- త్రిపురారి కృష్ణమూర్తిశర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు

ఆలయంలో 1,180 కలశాలలతో పూజ

మహా కుంభాభిషేకంలో 1,180 కలశాలతో పూజలు నిర్వహిస్తాం. కుంభాభిషేకంతో ఆలయానికి కీర్తి మరింత పెరుగుతుంది. ఈ ఘట్టాన్ని భక్తులు తిలకిస్తే పుణ్య ఫలం సిద్ధిస్తుంది.

-పనకంటి ఫణీంద్రశర్మ, ఆలయ ఉప ప్రధాన అర్చకుడు

ఏర్పాట్లు పూర్తి చేశాం : ఆలయ ఈవో మహేశ్

మహా కుంభాభిషేక ఘట్టానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది, విద్యుత్ కాంతులు, కుంభాభిషేక ఘట్టం వీక్షించేందుకు ప్రత్యేకంగా నాలుగు ఎల్ ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశాం. ఈ మూడు రోజులు ఆలయంలో దర్శనం ఉండదు. తదుపరి దర్శనాలు యథావిధిగా కొనసాగుతాయి.

నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్‌నకు విద్యార్థుల ఎంపిక

గణపురం/ చిట్యాల/ మహదేవపూర్/ కాటారం (మల్హార్), ఫిబ్రవరి 6 : నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థులు ఎంపికయ్యారు. గణపురం మోడల్ పాఠశాల, చెల్పూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పీ రిషిత, ఏ కృష్ణ, వాసంపల్లి జాహ్నవి, చిట్యాల మండలం జూకల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అభిలాష్, మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అనుగ్న వసంత, నారిశెట్టి అక్షిత, మల్హార్ మండలంలోని తాడిచర్ల పాఠశాల విద్యార్థినులు బోయిని సిరిచందన, పోలోజు వర్ధిని ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తిరుపతి, హెచ్ఎంలు అశోక్, కృష్ణ, సరిత, తిరుపతి తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేవరకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున విద్యార్థి ఖాతాలో జమ అవుతాయని చెప్పారు. వారిని ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా

ములుగురూరల్, ఫిబ్రవరి 6 : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట గురువారం రెండో ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించారు. ఈ మేరకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావుకు అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మద్దతు ప్రకటించారు ఈ నెల 17వ తేదీ వరకు సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెలకు పూనుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 2వ ఏఎన్ఎం సంఘం నాయకులు సరోజన, కోడి సుజాత, వజ్ర, పావని, మమత, సరోజిని, శోభారాణి, స్వప్న, సరిత, సరస్వతి, లలిత, సూర్యకాంత, సమ్మక్క, సబిత, పుణ్యవతి, కవిత, లక్ష్మి, రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ అమ్జద్‌పాషా పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో ముగిసిన పోలీస్ క్రీడలు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6 : అంబేద్కర్ స్టేడియంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. పోటీల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువత పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఎస్పీ కిరణ్‌ఖరే హాజరై భూపాలపల్లి సబ్ డివిజన్, జిల్లా పోలీస్ కార్యాలయ వింగ్ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ పోటీల్లో భూపాలపల్లి జట్టు విజేతగా నిలువగా, మొగుళ్లపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులకు ఎస్పీ బహుమతులు అందజేశారు. క్రీడలు విజయవంతం కావడానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి, నారాయణ నాయక్, సీఐలు నరేశ్‌కుమార్, రామచంద్రరావు మల్లేశ్, వెంకటేశ్వర్‌రావు, నగేశ్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఎస్సైలు పాల్గొన్నారు.

నేతకానీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మంగపేట,ఫిబ్రవరి 6 : అన్ని రంగాల్లో వెనుకబడిన నేతకాని కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నేతకాని మహర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దీకొండ కాంతారావు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నేతకాని కుల సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో సుమారు 18లక్షల మంది నేతకాని కులస్తులున్నారని, వీరిలో అత్యధిక కుటుంబాలు కడు బీదరికంలో జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటన విడుదల చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పూసల నర్సింహారావు, జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం నర్సింహారావు, భీమ్ సైనిక్‌దళ్ మండల అధ్యక్షుడు జిమ్మడ నాగేశ్వర్‌రావు, బసారి హరికృష్ణ, దీకొండ బాబు, సునారి కృష్ణయ్య పాల్గొన్నారు.

పంబాల కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

వెంకటాపూర్, ఫిబ్రవరి 6 : పంబాల కులస్తులపై మంద కృష్ణమాదిగ, గంటా చక్రపాణి, వెంకటేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలంగాణ పంబాల కుల వృత్తి కొలుపు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ మహేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును మూడు గ్రూపులుగా చేసి ఏ గ్రూపులో పంబాల కులం ఉంటే మందకృష్ణమాదిగ పంబాల కులం ఎంతో ఎదిగిందని, వారిని ఏ గ్రూపులోకి తీసుకురావడంలో కుట్ర జరిగిందని అనడం సరికాదని అన్నారు. గంటా చక్రపాణి ఒక ప్రొఫెసర్ అని, అతను పంబాల కులస్తుడై కూడా ఏ గ్రూపులో ఎలా ఉంటారనడం సరికాదని, చక్రపాణి ఎదిగితే పంబాల కులస్తులు అందరూ ఎదిగినట్లు కాదని అన్నారు. వారి వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మహేందర్ తెలిపారు.

వివిధ రంగాల్లో రాణించిన ప్రముఖులకు సన్మానం

మహదేవపూర్, ఫిబ్రవరి 6 : మండలంలో వివిధ రంగాల్లో రాణించిన పలువురు ప్రముఖులను కాళేశ్వరముక్తీశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వామన్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. విద్యారంగంలో విశేష సేవలందించిన ఇంగ్లిష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకుడు ఎంఎం శశి, ఫొటోగ్రాఫర్ రాజు, ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కావేరి జ్యోతి, ప్రభుత్వ పాఠశాలల హెఎంలు బండం రాజిరెడ్డి, సరిత , ఆదర్శ రైతు తాడికొండ బాపురెడ్డి తో పాటు పలువురికి శాలువా కప్పి సన్మానించారు.గ్రామంలో పుట్టి విశేష కృషి, పట్టుదలతో ఆదర్శంగా నిలువడం గర్వకారణమన్నారు. మాజీ సర్పంచ్ కోట రాజబాబు, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఏ ప్రభాకర్, గట్టయ్య పాల్గొన్నారు.

డిక్లరేషన్ నోటిఫికేషన్‌లో సవరణలుంటే తెలుపాలి

భూపాలపల్లి ఆర్డీవో రవి

గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అధికారులు

గణపురం, ఫిబ్రవరి 6 : డిక్లరేషన్ నోటిఫికేషన్‌లో సవరణలుంటే తెలుపాలని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. గురువారం మండలంలోని ధర్మరావుపేట రెవెన్యూ గ్రామ శివారులోని ఓసీ–త్రీ ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం నగరంపల్లి గ్రామ పంచాయతీ పరిధి కొండంపల్లి గ్రామంలోని ఇంటి స్థలాలను స్వాధీనం చేసుకునేందుకు 41.29 ఎకరాలు ఆబాది భూ నిర్వాసిత రైతుల వివరాలను రెవెన్యూ, సింగరేణి అధికారులు గ్రామసభలో వెల్లడించారు. భూ సేకరణకు సవాళ్లు, సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డీఎన్‌లో పేర్కొన్న లబ్ధిదారుల వివరాల్లో ఏమైనా సవరణలు ఉంటే రెండు మూడు రోజుల్లో రెవెన్యూ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. వారం రోజుల్లో అవార్డు జాబితాను ప్రకటిస్తామని, తర్వాత సవరణలు చేసేందుకు అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, ఎస్‌వో టు జీఎం కవీంద్ర, ప్రాజెక్టు అధికారి భిక్షమయ్య, రెవెన్యూ ఆర్ఐ దేవేందర్, సర్వేయర్ నిరంజన్, మేనేజర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, నాయకులు అయిలేని రామచంద్రారెడ్డి, కొండం రాజేంద్రప్రసాద్‌రెడ్డి, దాసరి లక్ష్మయ్య, అజిత్ సుంకరి సతీశ్ పాల్గొన్నారు.

సమయస్ఫూర్తితో వ్యవహరించాలి

మాట్లాడుతున్న కమాండర్ ఎస్కే బెహ్రా

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6 : ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించాలని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ ఎస్కే బెహ్రా తెలిపారు. గురువారం మోరంచపల్లిలో ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై కమ్యూనిటి అవగాహన కార్యక్రమం నిర్బహించగా ఆయన మాట్లాడారు. కలెక్టర్ రాహుల్ శర్మ, 10వ బెటాలియన్ కమాండెంట్ వీవీఎస్ ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో ఫిబ్రవరి 14 వరకు మండల కేంద్రాలు, పరిసర గ్రామాలు, పాఠశాలలు, పరిశ్రమల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఎఫ్ బృందాలు నిర్వహించిన డెమోలు, విపత్తులు సమయంలో తీసుకునే చర్యల మాక్ డ్రిల్‌ను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో నాగరాజు, ఆర్ఐ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా భరోసా సెంటర్

డీసీఆర్బీ డీఎస్పీ కిశోర్‌కుమార్

భరోసా సెంటర్ సిబ్బందితో డీఎస్పీ కిశోర్‌కుమార్

ములుగురూరల్, ఫిబ్రవరి 6 : బాధిత మహిళలకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని డీసీఆర్బీ డీఎస్పీ కిశోర్‌కుమార్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ గురువారం నాటికి సంవత్సరం పూర్తి చేసుకోగా సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో భరోసా సెంటర్ ఇన్‌చార్జి ఆఫీసర్ ఎస్సై స్రవంతి, సెంటర్ కోఆర్డినేటర్ జే అనూష, సిబ్బంది యువతులకు, మహిళలకు సదస్సులు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో ధైర్యాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు. సెంటర్ ఏర్పడిన యేడాది కాలం నుంచి రేప్, ఫోక్సో కేసుల బాధితులకు ఆర్థిక సాయం అందించామని, ఆర్థిక పరిస్థితులు సరిగా లేని మహిళాబాధితులకు సైతం భరోసా అసిస్టెంట్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు ఆయన తెలిపారు.

వ్యవసాయ పంప్‌సెట్లకు సోలార్ విద్యుత్‌కు సర్వే

కాటారం, ఫిబ్రవరి 6 : కాటారం గ్రామంలో పీఎం కుసుమ్ (కిసాన్ సురక్ష, ఉద్దాన్ మహాభియాన్) యోజనలో భాగంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది గురువారం వ్యవసాయ పంప్‌సెట్ల సర్వే నిర్వహించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద కాటారాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేయగా ఇటీవల విద్యుత్ శాఖ అధికారులు ఇళ్ల మీటర్ల సర్వే నిర్వహించారు. ప్రస్తుతం పొలాల వద్దకు వెళ్లి మోటార్లను సర్వే నిర్వహించారు. సర్వేలో అందుబాటులో లేని కాటారం రెవెన్యూ శివారు రైతులు శుక్రవారం నుంచి సంబంధిత డాక్యుమెంట్లతో సబ్‌స్టేషన్ వద్ద సంప్రదించాలని ఏడీఈ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ సబ్ ఇంజినీర్ చంద్రారెడ్డి, పలిమెల సబ్ ఇంజినీర్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, లైన్‌మెన్ చంద్రమౌళి, సిబ్బంది ముక్కెర మహేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండుసున్న

ఏటూరునాగారం, ఫిబ్రవరి 6 : పార్లమెంట్‌లో ఈనెల 1న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపు గుండుసున్నా అని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ దావుద్ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో గురువారం వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు ఏ మాత్రం బడ్జెట్ కేటాయించకుండా సవితి తల్లి ప్రేమ చూపారని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీకి చెందిన 8మంది పార్లమెంట్ సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ధర్నాలో ప్రజా సంఘాల జిల్లా, మండల నాయకులు యాకూబ్, బండారి నర్సింహులు, బోట కృష్ణ, నాయిని కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కే బాలు, డివిజన్ కమిటీ సభ్యుడు గణేశ్, మండల అధ్యక్షుడు ధనుష్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎట్టి చలపతి పాల్గొన్నారు.

మల్లంపల్లిలో మంచినీరు కలుషితం

గుర్తించిన అధికారులు

నీటి కలుషితంపై కృష్ణారావుకు వివరిస్తున్న మల్లంపల్లి గ్రామస్తులు

ములుగురూరల్, ఫిబ్రవరి 6 : మల్లంపల్లిలో ప్రజలకు సరఫరా అవుతున్న మంచినీరు కలుషితంగా ఉన్నట్లు ఉమ్మడి వరంగల్, అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం పబ్లిక్ హెల్త్ లేబరేటరీ సివిల్ సర్జన్ బాక్టీరియాలాజిస్టు డాక్టర్ కృష్ణారావు, వైద్య బృందం గురువారం గుర్తించారు. ఈ మేరకు మల్లంపల్లి మండలకేంద్రంతోపాటు మంచినీళ్లపల్లి, కుమ్మరిపల్లి, హ్యూమయినగర్ గ్రామాలను వారు సందర్శించారు. భవిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి మొగిలి మల్లంపల్లి మండలకేంద్రంలో ప్రజలు తరచూ రోగాలబారిన పడుతున్నారని, మరణాలు పెరుగుతున్నాయని తెలియజేయడంతో ఈ బృందం గ్రామాల్లోని నీటిని పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని నీటిని ల్యాబ్‌లో టెస్ట్ చేసిన రిపోర్టులను స్థానిక ప్రజలకు తెలిపారు. కలుషితమయ్యే నీటి ప్రాంతాలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ గూడెపు ఇందిరారాజిరెడ్డి, మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార